# ప్రాసక్రీడలు

శ్రీశ్రీ

ఆధివాస్తవికానందం
అఆ ఇఈ ఉఊ
కచటతపలు గసడదవలు
ఋౠ ఌౡ

ఝాన్ పోల్ సార్ట్ సాధించిన
ఎగ్జిస్టెన్షియాలిజం
జనన మరణ నరక నాక
సబ్ సూపర్ రియాలిజం

అడుగుజాడ గురజాడది
అది భావికి బాట
మనలో వెధవాయత్వం
మరిపించే పాట

రాయప్రోలు మైలురాయి
అబ్బూరి చలివేందిర
సౌభద్రుని ప్రణయ యాత్ర
చదవాలని తొందర

యెంకిపాట వన్సుమోరు
కవికోకిల గబ్బిలం
విశ్వ సత్య నాథా యణ
అగ్గిమీద గుగ్గిలం

గుడివెంకటపాటిచలం
కలంకోర కోరాడెన్
చింతాక్షత లావృలించి
శ్లేషపాన్పు జీరాడెన్

శాష్ణకృస్త్రి విష్పరించు
చారు వేదనారోగమ్
జలరుక్మిణి సూత్రనాథ
శాస్త్రి పాడు శ్రీరాగమ్

అమ్మయ్యో మెరుపు బాకు
తుపాన్డేగ సిరారాత్రి
శివశంకలశాస్త్రి కన్ను
చెదపట్టిన భూతధాత్రి

పఠా పిఠా ప్రయోగించు
పటుకఠోరకుఠారాలు
నారాయణబాకు మొనల
కాకరపూమతాబాలు

ఆరో రుద్రుడి స్వప్నం
త్వమేవాహ మహంబ్రహ్మ
యస్ జి వో సూచ్యదికథ
పలుకుతుంది కలంజిహ్వ